జనగామలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా

సింగరాజుపల్లి నుంచి బీఆర్ఎస్ శ్రేణులతో వెళ్తున్న పల్లా సుందర్‌రాంరెడ్డి

పాలకుర్తి నుంచి ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


పెంబర్తిలో బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్మెటలో జెండావిష్కరించి ఎల్కతుర్తికి వెళ్తున్న నాయకులు

నెల్లుట్ల వద్ద బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న చౌదరపెల్లి శేఖర్

బచ్చన్నపేటలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

రఘునాథపల్లి నుంచి ఎల్కతుర్తికి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తరిగొప్పుల నుంచి ఎల్కతుర్తికి బస్సులో వెళ్తున్న నాయకులు

పెంబర్తి వద్ద హైవేపై వాహనాలు

ఎల్కతుర్తి సభ వద్ద మహిళా నేత

కడవెండిలో పార్టీ జెండా ఎగురవేస్తున్న తాటిపల్లి మహేశ్

ఉద్యమ స్ఫూర్తితో కదిలిన ఊళ్లు

- ఎల్కతుర్తి సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు
- జై బీఆర్ఎస్.. జై కేసీఆర్ అంటూ నినాదాలు
- జిల్లా పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే పల్లా
- వాహనాల్లో వేలాదిగా రజతోత్సవ సభకు..

జనగామ, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం జిల్లాలో ఘనంగా జరిగాయి. ఊరూవాడ పార్టీ జెండాలను ఆవిష్కరించుకొని సంబురాలు జరుపుకున్న క్యాడర్ పెద్దఎత్తున ఎల్కతుర్తిలో జరిగిన రజతోత్సవ సభకు తరలివెళ్లారు. జనగామలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల్లోకి అడుగు పెట్టిన బీఆర్ఎస్ పార్టీకి ఉజ్వల చరిత్ర ఉందన్నారు. 2001 ఏప్రిల్ 27న పురుడు పోసుకొని అధినేత కేసీఆర్ త్యాగనిరతితో తెలంగాణ సాధన అజెండాగా దేశంలోని 34 పార్టీల మద్దతు సంపాదించి పార్లమెంట్‌లో తన చాణిక్యతను ప్రదర్శించి 2014లో తెలంగాణను సాధించారని గుర్తు చేశారు.2014 అసెంబ్లీ ఎన్నికల్లో 66 సీట్లు సంపాదించి దేశం గర్వించేలా 24 గంటల కరెంటు, కోటి ఎకరాలకు సాగునీరు, రైతు బీమా, రైతులకు రుణమాఫీ అమలు చేసి తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా రైతులకు బీమా లేదు.. బంధు లేదు.. వడ్లకు బోనస్ ఇవ్వకపోగా హామీలు నీటి మూటలుగా మిగిలాయన్నారు.

ప్రజలకు అండగా గులాబీ పార్టీ ..

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబురాలు జిల్లా కేంద్రంలోని 22, 11, 12వార్డుల్లో పండుగలా నిర్వహించగా, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై బీఆర్ఎస్..జై కేసీఆర్ నినాదాలతో వార్డులన్నీ మార్మోగాయి. పటాకుల మోత, స్వీట్ల పంపిణీతో అంతటా సందడి నెలకొన్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ 25సంవత్సరాల్లో ఒక పార్టీ మనుగడ సాధించడం చాలా కష్టమని, కాటగలిసిన తెలంగాణను 14ఏండ్ల సుదీర్ఘకాలం ఉద్యమించి రాష్ట్రంగా ఆవిర్భవించేలా అవిరామంగా కృషిచేసి పోరాట యోధుడిగా కేసీఆర్ నిలిచారన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పాలు, నీళ్ల తేడా తెలిసిందని, మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్త పథకాలు లేవని, బీఆర్ఎస్ అమలు చేసినవి బంద్ చేశారని విమర్శించారు. రాబోయే రోజుల్లో గులాబీ జెండాను గెలిపించుకొని మన బతుకులు మార్చుకుందామని అన్నారు. 18 నెలల్లో తాను నియోజకవర్గంలో నిరంతరం అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. వైద్య సేవలు కూడా కొనసాగిస్తున్నానని చెప్పారు. అర్హులు ఉంటే కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్లి సంక్షేమ పథకాలు ఇప్పించే బాధ్యత నాదే అని పల్లా అన్నారు. అనంతరం 11,12 వార్డుల్లో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.

కేటీఆర్‌ను గజమాలతో సత్కరించి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పల్లా

జనగామలో కేటీఆర్‌కు ఘనస్వాగతం

జనగామ, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ) : ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే గులాబీ పార్టీ రజతోత్సవ సంబురాలకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదివారం జనగామలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, ముఖ్యకార్యకర్తలను కేటీఆర్‌కు పరిచయం చేసి మధ్యాహ్న భోజనం అనంతరం భారీ కాన్వాయ్‌తో ఎల్కతుర్తికి బయలుదేరి వెళ్లారు.

దారులన్నీ ఎల్కతుర్తి వైపే..

నర్మెట, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజోత్సవ సభ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన నేపథ్యంలో నర్మెట మండలంలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. అంతకు ముందు ఆయా గ్రామాల్లో నాయకులు బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలం అధ్యక్షుడు చింతకింది సురేశ్, ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, పెద్ది రాజిరెడ్డి, తేజావత్ గోవర్ధన్, ఆమెడపు కమలాకర్‌రెడ్డి, ఎండి గౌస్, నక్కల రవి తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలం నుంచి సుమారు మూడు వేల మంది కార్యకర్తలు బస్సుల్లో, ప్రైవేటు, సొంత వాహనాల్లో ఎల్కతురతి సభకు తరలివెళ్లారు. ముందుగా అమరవీరుల స్తూపం వద్ద ప్రొఫెసర్ జయశంకర్‌సార్, ప్రజాకవి కాళోజీ నారాయణరావు, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ పూర్ణచందర్, వైస్ చైర్‌పర్సన్ రాధ, మండల నాయకులు సతీశ్‌రెడ్డి, మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, కనకయ్య, బాలచందర్, కొండి వెంకట్‌రెడ్డి, కోనేటి స్వామి, ముశి ని రాజుగౌడ్, బావండ్ల కృష్ణంరాజు, అనిల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నరేందర్, షబ్బీర్, జావీద్, సందీప్, కైసర్, బిక్షపతి, ఫిరోజ్,, వంగాల శ్రీకాంత్ రెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మృత్యువు ఒడిలోకి వెళ్లి తెలంగాణ సాధించిన మహానేత కేసీఆర్ అని, వారి పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్ అన్నారు. మండలంలోని నెల్లుట్ల వద్ద ఆదివారం బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్ది భారతదేశంలోనే ప్రధాన స్థానంలో నిలిపిన మహానేత కేసీఆర్ అన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతకు మందు గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామశాఖల అధ్యక్షులు పార్టీ జెండాలను ఆవిష్కరించి, స్వీట్లు, పండ్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. మండలం నుంచి సుమారు ఐదు వేల మందితో ఎల్కతుర్తిలో జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్, మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ చైదరపెల్లి శేఖర్, మాజీ మండల అధ్యక్షులు ఏదునూరి వీరన్న, దుంబాల భాస్కర్‌రెడ్డి, నాయకులు గండి యాదగిరి, ఉడుగుల భాగ్యలక్ష్మి, గట్టగల్ల శ్రీహరి, కేమిడి యాదగిరి ఎడ్ల రాజు, బెజ్జం చంద్రయ్య, బాల్నె సత్యనారాయణ, కేమిడి కవిత వెంకటేశ్, బెజ్జం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గద్దెల వద్ద జెండాను ఆవిష్కరించి వాహనాల్లో వెళ్లారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి కుమార్‌గౌడ్ మాట్లాడుతూ మండల నుంచి సుమారు ఐదు వేల మందిని తరలించినట్లు తెలిపారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యగులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాటలు వినేందుకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు ఐదు వేల మంది ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో ఎల్కతుర్తికి తరలివెళ్లారు. గ్రామాల్లో గులాబీ జెండాలను ఎగురవేసి జై తెలంగాణ... జై కేసీఆర్ నినాదాలతో బయల్దేరారు. మార్గమధ్యంలో పులిహోర, తాగునీరు పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశారు మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో వాహనాల్లో వెళ్లారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండలంలోని అన్ని గ్రామాల నుంచి రజతోత్సవ సభకు తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో గ్రామాల్లో గులాబీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చిలివేరు లింగం, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : జనగామ మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు వాహనాల్లో తరలివెళ్లారు. పెంబర్తిలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. జై కేసీఆర్.. జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు ఎల్కతుర్తి సభకు వెళ్తున్న వారికి పార్టీ నాయకులు భోజనాలతో పాటు నీళ్లు, మజ్జిగ, అందజేశారు. జాతీయ రహదారిపై భారీగా వాహనాలు వస్తుండడంతో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు చీమలదండులా ఎల్కతుర్తి సభకు తరలివెళ్లారు. ఉద్యమ నేత కేసీఆర్ మాటలు వినాలనే ఆసక్తితో వేలాదిగా వెళ్లారు. మరోవైపు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ జెండాను మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య జెండాను ఆవిష్కరించారు. గ్రామాల్లోనూ పార్టీ నాయకులు గులాబీ జెండాలను ఆవిష్కరించి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో తరలివెళ్లారు.

గొల్లపల్లిలో అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పాలకుర్తిలో..

పాలకుర్తి : స్వరాష్ట్ర సాధకుడు; తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రసంగం కోసం వేలాది మంది ఎల్కతుర్తికి వెళ్లారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో మండలం నుంచి వాహనాల్లో తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తిలో ర్యాలీ నిర్వహించి బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించి రజతోత్సవ సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కత్తి సైదులు, బానోత్ మహేందర్, గర్వందుల మల్లేశ్, జోగు గోపి, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, ఎడవెల్లి కృష్ణ, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, కటారి పాపారావు, శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్మడి ప్రకాశ్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండల కేంద్రంతోపాటు మల్కాపూర్, రాజవరం, చిన్నపెండ్యాల, కొండపూర్, వంగాలపల్లి, లింగంపల్లి, శ్రీపతిపల్లిలో అయా గ్రామాల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మాచర్ల ప్రవీణ్‌కుమార్, వెన్నం మాధవరెడ్డి, ఎండీ యాకూబ్ పాషా, గుంటి భీములు, గాలి ప్రవీణ్, చిట్యాల దయాకర్, రచ్చ రవీందర్ గులాబీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలతో ఎల్కతుర్తిలో జరిగే సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఎడవెల్లి కృష్ణారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, నాయకులు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, జనగామ యాదగిరి, తాళ్లపల్లి జగన్నాథం, చిల్పూరు మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, బత్తుల రాజన్‌బాబు, రవీందర్‌రెడ్డి, పాగాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


స్టేషన్‌ఘన్‌పూర్‌లో నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

అంబర్‌పేట నుంచి బస్సులో వెళ్తున్న పార్టీ అభిమానులు

మంచుప్పులలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసిన శ్రేణులు

చిల్పూరు నుంచి ఎల్కతుర్తికి బయల్దేరుతున్న నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★MS Office & Multimedia Teaching చేయుటకు Trainer (Full Time / Part Time) కావలెను. Monthly Salary Rs. 15,000/-. Vidyarthi Computers. Cell: 6309013619
NTW-6586

సమ్మర్ స్పెషల్ ఆఫర్

★ శ్రీశైలి బ్యూటి పార్లర్ Only అడ్మిషన్ ఫీ 2,000/- with సర్టిఫికెట్ ఫ్రీ, బ్యూటిషన్, మగ్గం వర్క్ కోర్స్ నేర్పించబడును. వెంటనే సంప్ర: Call Me: 9989060668.
NTW-15698

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కేసీఆరే మా ప్రాణం..

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 27 : ఉద్యమ నేత, తెలంగాణ జాతి పిత కేసీఆర్ అంటే మాకు ప్రాణం. ఆ మహా నాయకుడు మా ఉమ్మడి వరంగల్ జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉంది. ఆయనను ఎప్పుడు చూడాలే? ఆయన చెప్పే మాటలు ఎప్పుడు వినాలే అన్న ఆసక్తి ఉంది. తెలంగాణకు శ్రీరామరక్ష అయిన మా నాయకుడు కేసీఆర్ రజతోత్సవ సభకు భక్తులంతా కలిసి గుడికి వెళ్లినట్టుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలే కాదు జనం కూడా స్వచ్ఛందంగా తరలి వస్తున్నారు. ఈ పండుగ వాతావరణాన్ని చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో మా బీఆర్ఎస్‌దే అధికారం అని ధీమాగా చెప్పొచ్చు. జై తెలంగాణ, జై కేసీఆర్. గులాబీ జెండాదే విజయం.

–గుర్రం నాగరాజు,
బీఆర్ఎస్ నాయకుడు, జనగామ

సభతో కాంగ్రెస్‌కు కనువిప్పు కలగాలి..

ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్ వాళ్లకు కనువిప్పు అయిత దని అనుకుంటున్నా.. రాష్ట్రాన్ని నాశనం నాలుగు పాళ్లు చేసిండ్లు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒక్కతాటిమీద లేదు. ఏ నిర్ణయం తీసుకునే ధైర్యం సీఎం రేవంత్‌కు లేదు. మా ఊర్లో నుంచి సభకు 200 మంది పోతున్నాం ఊళ్ళల్లో చెరువులు ఎండినై.. గొర్లకు నీళ్లు లేవు . గతంలో ఏప్రిల్‌లోనే ఎస్సారెస్పీ నీటితోని చెరువులు అలుగులు పోసేది. మా ఊర్ల ధాన్యం కొనుగోలు కేంద్రం పెట్టి 20 రోజులైంది. ఒడ్లు కొంటలేరు. కనీసం ఐదు లారీలు ఎత్తలే.. ఎండాకాలం మిషన్ భగీరథ నీరు రావడం లేదు.

– గోవిందరెడ్డి, తిరుమలగిరి,
సూర్యాపేట జిల్లా

ఊరు,వాడ రెపరెపలాడిన గులాబీ జెండా

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లావ్యాప్తంగా పార్టీ గద్దెలపై గులాబీ జెండా రెపరెప లాడింది. జనగామ పట్టణంలోని 30 వార్డుల్లో ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. 11, 12, 22 వార్డుల్లో ఎమ్మెల్యే పల్లా బీఆర్ఎస్ జెండాలను ఎగరేశారు. పల్లా మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హృదయాల్లో తమ ఇంటి పార్టీగా బీఆర్ఎస్ స్థిరపడిందని తెలిపారు. జెండాలు వేరయినా, ఎజెండా ఒక్కటేనన్న సిద్ధాంతంతో ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాడు యావత్ తెలంగాణ సమాజాన్ని ఒక్క తాటిమీదకు తీసుకొచ్చారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక తెలంగాణను సస్యశ్యామలం చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని విమర్శించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే పల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మ యాదగిరిరెడ్డి, గుర్రం భూలక్ష్మి నాగరాజు, పాక రమ, పగిడిపాటి సుధ సుగుణాకర్‌రాజు, సమద్, ముస్త్యాల దయాకర్, పేర్ని స్వరూప, సీనియర్ నాయకులు పసుల ఏబేల్, నీల యాదగిరి, ఉడుగుల నర్సింహులు, తిప్పారపు విజయ్, ఉల్లెంగుల సాయిలు, ఎనగందుల కృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో మాజీ కౌన్సిలర్ పగిడిపాటి సుధ సుగుణాకర్‌రాజు ఆధ్వర్యంలో 1, 2, 3 వార్డుల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు ఎల్కతుర్తిలో జరిగిన రజతోత్సవ సభకు తరలివెళ్లారు.

జనగామ 3వ వార్డు నుంచి ఎల్కతుర్తికి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

దేవరుప్పలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

దేవరుప్పుల, ఏప్రిల్ 27 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. నాడు చదువుకున్న 93 మంది విద్యార్థులు ఒకచోట చేరి నాటి మధుర స్మృతులను నెమరువేసుకుని సంబురాలు జరుపుకున్నారు. పాఠశాలకు తమవంతు చేయూతనివ్వాలని నిర్ణయించారు. నాటి గురువులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఉప్పల రమేశ్‌శర్మ, రిటైర్డ్ ఎంఈవో మహ్మద్ నబీ సాహెబ్, ఎంఈవో అప్పిడి యాదవరెడ్డి, బిళ్ల యాదవరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోలి తిరుపతిరెడ్డి, మహ్మద్ జాకీర్, బీ కోజీ, ముక్కెర కొండయ్య, గొడిశాల మలేశ్, రవీందర్, సుధాకర్, ఓర్సు ఎల్లయ్య, యాదగిరి, విజయలక్ష్మి, సృజన, సునీత, సుచరిత పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకెళ్లాలి

లింగాలఘనపురం, ఏప్రిల్ 27 : మాదిగలంతా పార్టీలకు అతీతంగా ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బొట్ల మహేశ్ అన్నారు. మండల కేంద్రంలో నల్ల ఉపేందర్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేసి సాధించిన ఎమార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను సన్మానించనున్నట్లు తెలిపారు. దీనికి మాదిగలంతా తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు సందెన రవీందర్, నిర్మల, భాస్కర్, రవి, కరుణాకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఈ ఏడాది నుంచే డిగ్రీ కళాశాల తరగతులు ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 27 : స్టేషన్ ఘన్‌పూర్‌కు మంజూరైన డిగ్రీ కళాశాల ఈ సంవత్సరం నుంచే ప్రారంభమవుతుందని డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, జనగామ ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డిగ్రీ కళాశాలలో 2025 - 2026 సంవత్సరానికి B.A CBCS (E/M), B.Com (COMP,APPL) CBCS (E/M), B.Sc (Life Science) CBCS (E/M), B.Sc (Physical Science) CBCS (E/M) కోర్సులు అందుబాటులో ఉంటాయని, ప్రతి కోర్సులు 60 సీట్లు ఉంటాయని ఆయన తెలిపారు. దీనిని విద్యార్థులు వినియోగించుకోవాలని నర్సయ్య కోరారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

బచ్చన్నపేట, ఏప్రిల్ 27 : చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని పడమటికేశ్వాపూర్ శివారు హనుమాన్‌పేటలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పాముకుంటకు చెందిన బోడపట్ల వెంకటయ్య (47) శనివారం సాయంత్రం రాజపేట నుంచి చేర్యాల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి గుంతలో పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన వెంకటయ్యను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హమీద్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రఘునాథపల్లి, ఏప్రిల్ 27: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని కోమల్ల సమీపంలోని హైవేపై ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినపల్లికి చెందిన గుంజులూరి విజయ్ (24) బైక్‌పై వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా, కోమల్ల సమీపంలో ముందు వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయి రేలింగ్‌కు ఢీకొన్నాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపారు.

కేసీఆర్‌ను స్వయంగా చూసేందుకే వచ్చా..